డ్రైనేజీ పనులను పరిశీలించిన చైర్మన్

నాగారంలో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, మే 23: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని బీఎంఆర్ కాలనీలో చేస్తున్న డ్రైనేజీ పనులను గురువారం మున్సిపాల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

మల్కాజిగిరి, మే 23: మద్యానికి బానిసైన ఓ యువకుడు ఆత్మహత్యా యత్నం చేసుకొని చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం... మచ్చ బొల్లారం సాయి రెసిడెన్సీకి చెందిన రానాప్రతాప్ సింగ్(33) సాఫ్ట్‌వేర్ సంస్థలో పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసై ఉద్యోగానికి వెళ్లడం మానేశాడు. ఇతనికి భార్య, బాబు ఉన్నారు. వారం క్రితం వేసవి సెలవులుకు భార్యతో పాటు బాబు నాందేడ్‌కు వెళ్లారు. మద్యానికి బానిసైన రానాప్రతాప్‌సింగ్ మానసికంగా ఆవేదన చెందుతున్నాడు. మానసిక ఒత్తిడితో మంగళవారం తన ఫ్లాట్‌లో మద్యం తాగి మత్తులో నీళ్లలో బ్లీచింగ్ ఫౌడర్ కలుపుకుని తాగాడు. తర్వాత అదే అపార్టుమెంట్‌లో ఉంటున్న బంధువుల వద్దకు వెళ్లి వాంతులు, వీరోచనాలు చేసుకున్నాడు. బంధువులు ఏమైయిందని ప్రశ్నించడంతో నీళ్లలో బ్లీచింగ్ ఫౌడర్ కలుపుకుని తాగానని తెలిపాడు. వెంటనే వారు చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. తండ్రి సమీర్‌సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైనేజీ పూర్తి చేసి సీసీ రోడ్డు వేయాలి

ఘట్‌కేసర్,మే23: ఘట్‌కేర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే సీసీ రోడ్డు వేయాలని ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ సూచించారు. 15వ వార్డులో పూర్తయిన డ్రైనేజీ పనులను ఆమె గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డుల్లో డ్రైనేజీల కోసం జరిగిన పనులతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురైయ్యారని తెలిపారు.రాకపోకలు సరిగ్గా లేక చిన్న పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. అధికారులు,కాంట్రక్టర్లు శ్రద్ధ వహించి డ్రైనేజీ పూర్తయిన వెంటనే సీసీ రోడ్డు వేసి ప్రజలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం,మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

పలు చోట్ల నేడు కరెంట్ సరఫరా బంద్

మేడ్చల్ కలెక్టరేట్, మే 23: నాగారం, దమ్మాయిగూడ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు(శుక్రవారం) కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈలు కామేశ్వర్‌రావు, శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. నాగారం సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ సాయిబాబా గాంధీ నగర్ ఫీడర్ పరిధిలోని బీఎంఆర్, దత్తత్రేయ, శివ శక్తి, ఎస్ఎల్ఎన్, వెస్ట్ గాంధీ నగర్, భవానీనగర్, శివాలయం మెయిన్ రోడ్డు, రాంపల్లి చౌరస్తా, తదితర కాలనీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు,11కేవీ సింహపురి కాలనీ ఫీడర్ పరిధిలోని సింహపురి, ఓల్డ్ విలేజ్, వికాస్‌నగర్, వెంకటేశ్వర, నవత, హరితపురి, మధుర నగర్, దుర్గయ్య నగర్, దత్తత్రేయ, శివశక్తి, తారాపురి, లక్ష్మీ నగర్, ఓల్డ్ విలేజ్,తదితర కాలనీల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ ఉండదని అన్నారు.

దమ్మాయిగూడ సబ్ స్టేషన్ పరిధిలో...

11కేవీ డెంటల్ కాలేజ్ ఫీడర్ పరిధిలోని వైఎస్ఆర్ నగర్, గబ్బిలాల్ పేట్, రాజీవ్ గాంధీ నగర్, గిరిప్రసాద్ నగర్,శాంతి నగర్, ఈస్ట్ నందమూరి నగర్, తదితర కాలనీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, 11 కేవీ జవహర్‌నగర్ ఫీడర్ పరిధిలోని గబ్బిలాలపేట్-2, ఎన్ఎఫ్‌వీ కాలనీ, అంబెద్కర్‌నగర్, దొండతోట, కేసీఆర్‌నగర్, దేవేందర్‌నగర్, తదితర కాలనీల్లో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు కరెంట్ ఉండదు.

కీసర సబ్ స్టేషన్ పరిధిలో..

కీసర: కీసర విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డిపల్లి 11కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వీఆర్ఆర్ కాలనీ, రైసుమిల్లు, లక్ష్మీనగర్, కీసర తదితర ప్రాంతాల్లో, అలాగే పెద్దమ్మ చెరువు ఫీడర్ పరిధిలో కీసరలోని పెద్దమ్మ చెరువు మెయిన్‌రోడ్డు నుంచి అంకిరెడ్డిపల్లి కేజీఎఫ్ మెయిన్‌రోడ్డు వరకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని ఏఈ మురళీకృష్ణతెలిపారు.

సైనిక్‌పురి సబ్ స్టేషన్ పరిధిలో..

కాప్రా: సైనిక్‌పురి సబ్‌స్టేషన్ 11కేవీ లక్ష్మీపురం ఫీడర్ పరిధిలో రుక్మిణీపురం, అయోధ్యనగర్, త్యాగరాయనగర్, నయాక్రాంతినగర్, ప్రశాంత్‌నగర్ కాలనీల్లో శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు,అలాగే 11కేవీ వాయుపురి ఫీడర్ పరిధిలోని వాయుపురి, డిఫెన్స్‌కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటలవరకు, 11కేవీ రామాలయం ఫీడర్ పరిధిలోని డిఫెన్స్‌కాలనీ, జేజేనగర్, నేరేడ్‌మెట్, ఎమ్మార్వో, పోలీస్‌స్టేషన్, భవన్స్ కాలేజీ రోడ్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ నరేందర్ తెలిపారు.

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో..

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ 11కేవీ పీబీ కాలనీ, ఈస్ట్ చంద్రగిరికాలనీ, దేవినగర్, వినాయక్‌నగర్, డైట్ పరిధిలో ఉదయం 11నుంచి 12.30గంటల వరకు పూలపల్లి బాలయ్యకాలనీ, ఎన్‌బీహెచ్ కాలనీలు, కృపాకాంప్లెక్స్, శ్రీకృష్ణనగర్, సీతారాంనగర్, దేవినగర్, సైనిక్‌నగర్, రామబ్రహ్మంనగర్ . మధ్యాహ్నం 3నుంచి 4.30గంటల వరకు లాల్‌వాణినగర్, చంద్రగిరికాలనీ, వినాయక్‌నగర్, ఎల్బీ నగర్, వినాయక్‌నగర్ బ్లాక్-2, దినకర్‌నగర్, ఓల్డ్ నేరేడ్‌మెట్, న్యూవిద్యానగర్, కేశవనగర్, డైట్ కాలేజీ, దేవినగర్, భగత్‌సింగ్ నగర్ తదితరల కాలనీల్లో, అల్వాల్ ఫీడర్ పరిధిలో 13.00 నుంచి 14.00గంటల వరకు అల్వాల్, టెంపుల్ అల్వాల్, సర్కిల్ ఆఫీస్, మచ్చ బొల్లారం ఫీడర్ పరిధిలో15.00నుంచి 16.30గంటల వరకు సాయిరెడ్డి నగర్, శ్రీసాయి కాలనీ, చేతన్ హౌసింగ్ కాలనీ, కావేరి ఎన్‌క్లేవ్, స్నేహ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

డెంటల్ కాలేజీ ఫీడర్‌లో...

జవహర్‌నగర్: 11కేవీ డెంటల్‌కాలేజీ ఫీడర్‌లో లక్ష్మీనగర్, సేవాలాల్‌తండా, ఆర్మీడెంటల్‌కాలేజీ, సీఎస్ఐ చర్చి మల్కారం, భగత్‌సింగ్‌కాలనీ, భాగ్యనగర్, మామిడితోట, కిష్టాపూర్, కృష్ణపురికాలనీ, గబ్బిలాల్‌పేట, శాంతినగర్, రాజీవ్ గాంధీనగర్ ప్రాంతాల్లో ఉదయం 10నుంచి 12 గంటల వరకు, సాయిబాబా ఫీడర్ పరిధిలోని మార్కెట్‌రోడ్డు, సిల్వర్‌సీగల్లీ, ముత్తుస్వామికాలనీ, మోహన్ రావుకాలనీ, వెంకటేశ్వరకాలనీ, భక్తభాయికాలనీ, వీరభద్రకాలనీ, మాజీ సైనికులకాలనీ, సుశ్మీతానగర్‌కాలనీ, ఆనంద్‌నగర్ కాలనీలలో మధ్యాహ్నం 3 నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఎర్రన్న తెలిపారు.

ఉప్పల్ సబ్ స్టేషన్ పరిధిలో ..

ఉప్పల్:ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో దేవేందర్‌నగర్, లక్ష్మీనారాయణకాలనీ, ఐడీఏ పరిసర ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, శిల్పారామం ఫీడర్ పరిధిలోని శిల్పారామం, భగాయత్ ఏరియా, డీ-మార్ట్‌లేన్, నాగోల్ మెట్రోస్టేషన్‌లేన్, గ్రీన్‌విచ్ అపార్ట్‌మెంట్స్, భారత్ పెట్రోల్ పంపులేన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు, 11 కేవీ నవభారత్ ఫీడర్ పరిధిలోని నవభారత్, చెమ్‌వేదలేన్, అశోక్‌లేలాండ్, మోడ్రన్‌బేకరిలేన్, ఎన్ఆర్‌బీ ఇండస్ట్రీ, అమృతాంజన్ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ,ఉప్పల్‌లోని సర్వేకాలనీ, సర్వే కార్యాలయం, స్క్కేవాక్, జెన్‌పాక్ట్ ఎదురుగా ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, వీటితోపాటుగా స్టేడియం రోడ్డు, ఐడీఏ మున్సిపల్ కార్యాలయం ప్రాంతంలో మధ్యాహ్నం 1.30నుంచి 3 గంటల వరకు, జాహేదీనగర్, బ్యాంక్‌కాలనీ, ఇందిరానగర్, అంబేద్కర్‌నగర్, సీతారాంకాలనీ, ఈస్ట్ అండ్ నార్త్ కళ్యాణపురి, బాలాజీ ఎన్‌క్లేవ్, రాఘవేంద్రకాలనీ, టీచర్స్‌కాలనీ, అజమత్‌నగర్, విసతత్‌కాలనీలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఉప్పల్ సెక్షన్ ఏఈ నిఖిల్ పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

ఏదులాబాద్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న జిల్లా అదపు కలెక్టర్ విజయేందర్

ఏదులాబాద్,మాదారంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

ఘట్‌కేసర్,మే23: జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇంకా మిగిలిపోయిన ధాన్యాన్ని సేకరించే పనులను అధికారులు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు.గురువారం ఘట్‌కేసర్ మండలంలోని మాదారం,ఏదులాబాద్ గ్రామాల్లో కొనసాగుతున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఐపీకే ద్వారా నిర్వహిస్తున్న ఈ కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు తలెత్తుతున్నాయా అని రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని సేకరించి,వెంటనే తూకం వేయాలని,ధాన్యాన్ని లారీలో లోడ్ చేసి రైస్‌మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని సేవకరించేందుకు అన్ని వసతులు అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయిలో సిబ్బంది,అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, దీంతో రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్,రైతులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలి

కేశవరంలోని మహిళా శక్తి టైలరింగ్ సెంటర్‌ను సందర్శిస్తున్న మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్.

శామీర్‌పేట, మే 23: మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం, మూడుచింతలపల్లి గ్రామాల్లో డ్వాక్రా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న మహిళా శక్తి టైలరింగ్ సెంటర్లను గురువారం జిల్లా కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫారాలు కుట్టడంలో వేగం పెంచాలన్నారు. కుట్టడంలో నాణ్యత పాటించి సకాలంలో విద్యార్థులకు అందించాలని సూచించారు. అదే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కింద కేశవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఆ నిధులతో చేపడుతున్ననిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అధికారుల పర్యవేక్షణలో పనులను నాణ్యతగా వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సాంబశివరావు, ఎంపీడీవో వత్సలాదేవి, తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, డీపీఎం సురేఖ, ఈఈపీఆర్ వేణుగోపాల్, ఏపీఎం మున్నుస్వామి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గడువులోగా యూనిఫామ్‌లు కుట్టాలి

కొర్రెములలో కుట్టు మిషన్ కేంద్రంలో మహిళలతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య.

ఘట్‌కేసర్,మే23: ఘట్‌కేసర్ మండలం కొర్రెముల్ గ్రామంలో నిర్వహిస్తున్న కట్టుమిషన్ కేంద్రాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సందర్శించారు. ఇక్కడ మహిళను కుడుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంలను ఆయన పరిశీలించారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడుతూ త్వరగా విద్యార్థుల డ్రెస్‌లను త్వరగా కుట్టడం పూర్తి చేయాలని సూచించారు.అదనంగా గ్రామాల్లో కుట్టు పని వచ్చే మహిళలను గుర్తించి కుట్టు కేంద్రానికి రప్పించాలని సూచించారు.ఇచ్చిన గడువు వరకు డ్రెస్సులను కుట్టాలని కుట్టు కేంద్రం నిర్వాహకులకు అదనపు కలెక్టర్ సూచించారు.

విద్యుత్ షాక్‌తో భవన నిర్మాణ కార్మికుడు మృతి

మల్కాజిగిరి, మే 23: విద్యుత్ షాక్‌తో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం ... అక్షిత ఇన్ఫ్రా కంపెనీలో పనిచేస్తున్న బియ్యాల భాస్కర్ (44) ఏసీ నిర్మాణపనులు చేస్తుంటాడు. సాయినగర్ కాలనీలో రమణ కొత్తగా భవనాన్ని కట్టుకుంటున్నాడు. ఉదయం భవనంలో ఏసీ పెట్టడానికి డ్రిలింగ్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి కిందపడిపోయాడు. వెంటనే చికిత్స కోసం దగ్గరలోని ఓ దవఖానకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమర్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు.

హైదరాబాద్ చాంప్ భవేష్ రెడ్డి జోడి విజయం

నేరేడ్‌మెట్, మే 23: బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ నిర్వహించిన హైదరాబాద్ జిల్లా చాంపియన్‌షిప్ టోర్నీలో యువ షట్లర్లు భవేష్ రెడ్డి, సాయిష్ జోడి విజేతలుగా నిలిచారు. మే20న మాదాపూర్‌లోని గేమ్‌పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమిలో అండర్ 13, 15, 17, 19 ఓపెన్ టోర్నీలు నిర్వహించారు. అండర్ 13 బాలుర డబుల్స్ ఫైనల్‌ల్లో భవేష్ రెడ్డి, సాయిష్ ద్వయం 21-14, 21- 19 తో దర్శ్ గోయల్, ధ్రువ్ సింగ్ జంటపై అద్భుత విజయం సాధించారు. టైటిల్ విజయంలో రాష్ట్ర టోర్నీలకు అర్హతసాధించారు.

మొదటినుంచే అద్భుతంగా ప్రత్యర్థులను చిత్తు చేసి విజయం సాధించారు. అంతకుముందు అండర్ 13 విభాగంలో క్రిషవ్ ద్వయం 21-10,21-16తో భవేష్ రెడ్డిపై అద్భుత విజయం సాధించడంతో భవేష్ సిల్వల్ మెడల్‌ను సరిపెట్టుకున్నాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ వర్ధమాన మహిళా బాక్సర్ నిఖత్ జరీన్, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ చాముండేశ్వరినాథ్, బ్యాట్ జాయింట్ సెక్రటరి యూవీఎన్ బాబు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కోశాధికారి కే. వంశీధర్, బ్యాట్ ఆఫీస్ సెక్రటరి పీవీఎల్ కుమార్, శారద హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.

చీర్యాల్‌లో మంత్రి వెంకట్‌రెడ్డి పూజలు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి స్వామివారి జ్ఞాపికను అందజేస్తున్న చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్

కీసర, మే 23: చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామివారిని గురువారం మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి పుట్టినరోజు కావడంతో సందర్భంగా దర్శించుకున్నారు.గర్భాలయంలో వేదపండితులు మంత్రి పేరుపై స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రిని ఆలయ చైర్మన్ లక్ష్మీ నారాయణగౌడ్, ఆల యధర్మకర్త శ్రీహరిగౌడ్ వేదపండితుల చేత ఆశీర్వచనం చేయించి మంత్రిని సన్మానించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలను అందజేశారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం..

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆహ్వానిస్తున్న జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి

మల్కాజిగిరి, మే 23: ప్రత్యేక తెలంగాణ ఉద్యమనాయకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ పదోవేడుకలకు ముఖ్యఅతిథిగా రావాలని జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 2న జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని మల్కాజిగిరి చౌరస్తా, అల్వాల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను సన్మానిస్తామని అన్నారు. బీఆర్ఎస్‌లో ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకుడు సురేందర్‌రెడ్డి, పరమేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఇంటర్ విద్యకోసం
చక్కటి వాతావరణంలో క్రమశిక్షణకు మారు పేరైన
నల్లమల్లారెడ్డి జూనియర్ కాలేజ్ లో
BiPC | M.P.C | M.E.C | C.E.C లో
చేరండి, మీ పిల్లలను చేర్పించండి
విశాలమైన భవనంలో చక్కటి క్లాస్‌రూమ్స్,ల్యాబ్స్,లైబ్రరి,ప్లేగ్రౌండ్స్
IIT / NEET / JEE మరియు EAPCET ల్లో కోచింగ్
డే-కం-రెసిడెన్షియల్
బాల బాలికలకు వేర్వేరు హాస్టళ్ళు
ఘట్‌కేసర్ మరియు ఉప్పల్ ప్రాంతాలకు బస్ సౌకర్యం కలదు
WHY WHAT HOW
NALLA MALLA REDDY JUNIOR COLLEGE
DIVYANAGAR College Code : 59369
Near Narapally at 16th KM from Hyderabad to Warangal Highway
Call: 8497999904/05, 9133377095/96

నకిలీ డాక్యుమెంట్ సృష్టించిన కేసులో వ్యక్తి అరెస్టు

కీసర,మే23: నకిలీ డాక్యుమెంట్ సృష్టించి ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేసుకొన్న కేసులో ఓ వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకి రిమాండ్ చేసిన ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట్ మండలానికి చెందిన సత్తు మహేశ్ బతుకుదెరువు కోసం మండలంలోని అహ్మద్‌గూడలో నివాసం ఉంటున్నాడు. మండల పరిధిలోని గోధుమకుంట రెవెన్యూ పరిధి టీపీఎస్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వెంచర్‌లోని ఫేజ్-3,సర్వేనంబర్ 157,163, 164, 165,166,167ల్లోని ప్లాట్ నంబర్ 57, 58లోని సుమారు 532 గజాల ప్లాట్‌కు సంబంధించి యజమానులు చాలా రోజుల నుంచి రావడం లేదని ఆ ప్లాట్‌పై మహేశ్‌తో పాషాబాయి, వీరభద్రరావు కలిసి కన్నేశాడు. ఆ ప్లాట్ ఖరీదు సుమారు రూ. కోట్ల రూపాయల వరకు విలువ చేస్తుంది. వీరంతా ఓ పథకం ప్రకారం ప్లాట్ ఓనర్‌కు తెలియకుండా నకిలీ డాక్యుమెంట్‌ను సృష్టించారు. ఆ ప్లాట్‌ను వీరభద్రరాజు పేరుపై దొంగ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ ప్లాట్ విషయంలో సత్తు మహేశ్ ప్రధాన నిందితుడిగా పోలీసులు విచారణ చేసి అతని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు.

PUBLIC NOTICE

Members of General Public are hereby informed that my client. Mr. T.Laxman, age 69 years, s/o.Late T.Seetha Ramulu has entered into an agreement with **GUDE SANDEEP AMARNATH** S/o **G.Swayam Prakash,** aged about 40 years & **Sri. GUDU KULDEEP AMARNATH** S/o **G. Swayam Prakash** aged about 38 years resident of Secunderabad, for purchasing Plot No.73 in survey No's 168/Ru/D, 168/U and 175/E/D admeasuring 240 Sq yards or 200.64 sq.mts situated at A.Narasimha Reddy colony, Peerzadiguda Village and Gram Panchayat, Revenue Mandal Ghatkesar, RR Dist, Telangana State for valuable consideration and paid advance and earnest money.

If any person, or institution have right, title, claim or interest related to the same they are hereby called upon to furnish the particulars of the said claim along with the supporting documents within 7 days of this notice to the undersigned/addressed failing which the person shall proceed to complete the sale transaction and subsequent objection if any shall not be entertained.

Sd/- **RAVINDER RAO KOTTAKONDA**
(ADVOCATE)
Off- Flat 103, Dundoo Classic Towers, Opp. Metro Pillar No.21, Padmarao Nagar, Secunderabad - 500025, T.S., INDIA
Mobile : 9848080305

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింట్స్ ఎల్.ఎన్. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, దాని యొక్క ఏరియా ఆఫీస్‌లో ఒకటి తార్నాక వద్ద కలిగిన వారు, తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పోచారం మున్సిపాలిటీ, అన్నోజిగూడ గ్రామం వద్దగల సర్వే నెం. 18 & 19లోని ప్లాట్ నెం. 22లో సెమీ-ఫినిష్డ్ ఇల్లు, విస్తీర్ణం 150 చ.గజాలు, ప్లింత్ ఏరియా 2584.17 చ.అడుగులు (గ్రౌండ్, ఒకటవ & రెండవ అంతస్తు - ప్రతీది 86139 చ.అడుగులు)కు సంబంధించి కె.శ్రీకాంత్‌కు అడ్వాన్స్‌గా ఇవ్వబడే ఫైల్ నెం. 70010600001676లో లోన్ పరిశీలనను ప్రతిపాదిస్తున్నారు. అయితే, నా క్లయింట్స్‌కు తెలియజేసునది ఏమనగా, ఒక లింక్ డాక్యుమెంట్ అనగా, ఎస్.బాలలింగం ఆర్ పేరున జె.నరేందర్ రెడ్డి మరియు గణేష్ కుమార్‌లచే అమలు చేయబడిన డాక్యుమెంట్ నెం. 7598/1990 గం SRO, ఉప్పల్ సమక్షంలో తగువిధంగా నమోదైన సేల్ డీడ్ పోయినదని మరియు దానిని ఎంత వెతికినా దొరకలేదని తెలియజేశారు.

ఎవరైనా వ్యక్తి/వ్యక్తులు నా క్లయింట్స్‌చే అడ్వాన్స్‌గా ఇవ్వబడే లోన్ కొరకు ఏదైనా ఆభ్యంతరం లేదా సదరు ఆస్తికి సంబంధించి ఏవైనా క్లెయిమ్‌లు కలిగివుంటే, వాటి గురించి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోగా వ్రాతపూర్వకంగా దిగువ సంతకందారుకు తెలియజేయవలెను. లేనిచో, కె.శ్రీకాంత్ పేరున లోన్ దరఖాస్తును నా క్లయింట్స్ పరిశీలించెదరు. ఆ తర్వాత ఎట్టి అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు అవి చెల్లనివిగా భావించబడును.

సం/- **B. సాయిరాం కృష్ణ,** న్యాయవాది
ఆఫీస్: నెం. 9, సెకండ్ ఫ్లోర్, శ్రీనాథ్ కాంప్లెక్స్, తాజ్‌మహల్ హోటల్ ఎదురుగా, S.D.రోడ్, సికింద్రాబాద్,
ఫోన్: 9849330409, 9849434951.

PUBLIC NOTICE

Under instructions from my client I state as under. My client has agreed to purchase all that piece and parcel of Plot No. 51 Part, in Survey No.36 Part, admeasuring 200 sq yards or 167.2 sq meters, situated at Pocharam Village and Gram Panchayat, Ghatkesar Mandal, RR District, from Smt. Ajanta Ghosh and Smt Neelanjana Ghosh Haldar. My client is getting registered the sale deed within a short period of time. If any person or persons have got any claim, right, title or interest in the aforesaid property, they may contact the undersigned, within seven (7) days from the date of the publication between 7.00pm to 10.00pm along with all original documents of title on which they intend to rely failing which my client shall proceed with the registration of sale deed and no claim or claims shall be entertained.

R.A. Achuthanand,
Advocate
H.No.1-1-651/7/1, Gandhinagar
Hyderabad-500 080.
Office Tel.: 040 27613027, 27608260

నియోజకవర్గ బీఆర్ఎస్ కమిటీల రద్దు

**ఉప్పల్, మే 23